## దీపం చెప్పిన కతలు

గోపిని కరుణాకర్

ఉన్నట్టుండి వాన వెలిసింది. యాపచెట్టు కొమ్మల్ని ఇది లించేసరికి నీళ్ళు పలపలా రాలి నాయి.

"వాన చానాసేపు కురిసింది. ఏవేళ అయింటుందో?" అని ఆవులించింది దిగవింటి దీపం.

"ఈపాటికి పిల్లల కోడి మంగళగుట్ట మింద వాలిపోయింటుంది" అనింది ఎగవింటి దీపం.

"అట్లయితే ఇంగ రెండు జాములు గడిస్తే తొలికోడి కూసేస్తుంది. ఇంగా రాలేదేమమ్మా ఈ గోపినింటిది. ఈ మనుషులకి వేళాపాళా లేదు. రాత్రిళ్ళు మనచేత ఊడిగం చేయించుకుంటా రు" అని విసుక్కునింది చిలకముక్కు దీపం.


"మనము ఊడిగం చెయ్యటానికి పుట్టలేదు. వెలుగునివ్వడానికి పుట్టినాము. దీపం పెట్టిన చేతులకి చేతులెత్తి మొక్కాలి. తిట్ట

# దీపం పెట్టిన చేతులు

గూడదు" అనింది పెద్దింటి దీపం.

"ఎందుకు మొక్కాలి?" అని అడిగింది చిలకముక్కు దీపం.

"ఎందుకు మొక్కాలంటే ఏం చెప్పేది? నీకు అర్తమయ్యేట్టు దీపం పెట్టిన చేతులు కత చెప్తాను. కుదురుగా కుర్చోని విను" అనింది పెద్దింటి దీపం.




* * *

పెదబ్బవాళ్ళ బడి సంతతోపులో వున్నింది.

ఉస్తికాయలపెంట నుంచి బక్కగా వుండే బాపనయివోరు వచ్చి చదువు చెప్పేవాడు. ముక్కు పట్టుకుంటే పాణం పొయ్యేట్టు వుండేది. ఆయన ఉన్నింది కొన్నాళ్ళే.

అనుమంతునాయుడు పెదబ్బ నెత్తుకోని, పీట పట్టుకోని వచ్చే వాడు. పిలకాయలందరు ఇసికలో కుర్చుంటే పెదబ్బ మాత్తరం పీట మింద కుర్చునేవాడు.

ఈ భోగం ఎన్నోనాళ్ళు జరగలేదు. బాపనయివోరు పొయ్యి పీలేరు నుంచి సుబ్బారెడ్డి అయివోరు వచ్చినాడు.

వచ్చీరాగానే,

"పిలకాయలందరూ ఇసికలో కుర్చుంటే నువ్వేమి ప్రత్యేకంగా పీటమింద కుర్చునేది? నువ్వేమన్నా పుడింగివా? లెయ్యి... పీటమింద నుంచి లేసి ఇసికలో కుర్చో" అన్నేడు బెత్తం చూపిస్తా సుబ్బారెడ్డి అయి వోరు.

"సార్.. వాళ్ళు దొరలు సార్. ఇసికలో కుర్చోరు" అన్నేడు మద్దిలో దూరి కుమ్మరోళ్ళ సూరిగాడు.

"రేయ్.. నువ్వు ఇట్లారా?" అని పిలిచినాడు.

సూరిగాడు పైకిలేచి అయివోరు ముందుకొచ్చి చేతులు కట్టుకోని



## అమృతా పొగడ్తలు

ఈమధ్య అమృతారావు ఏ పార్టీలో కనిపించినా దర్శకురాలు ఫరాను తెగ పొగిడేస్తూ వుంది. 'మైహూనా'లో ఆమె అవకాశమివ్వడం వల్లే తన గురించి పది మందికి తెలిసిందని అంటోంది. ఆ సినిమాలో నటించడం తన అదృష్టమని చెబుతోంది. ఇంతా చేస్తే అమృతాది అంత గొప్ప పాత్రేమీ కాదు అందులో. ఇక షాహిద్ కపూర్‌తో ఆమెకు బాగా చెడింది. 'లైఫ్ హోతో ఐసీ' సినిమా షూటింగ్‌లో ఇద్దరూ ఎడ మొహం పెడమొహమట! వీరిద్దరితో కలిసి షూటింగ్ ఎలా చేయాలో తెలియక డైరెక్టరు జుట్టు పీక్కుంటున్నాడట!

నిలబడినాడు. బెత్తం తీసుకోని వాడ్ని నాలుగు పీకులు పీకినాడు. ఆ దెబ్బతో పీటమింద నుంచి గబుక్కున లేసి ఇసికలో కుర్చున్నాడు పెదబ్బ.

బడి పైకప్పు ఎగిరిపొయ్యి వాసాలు కనిపిస్తా వున్నేయి. వానొస్తే తడిసిపోతా వున్నింది. ఆదివారం పొద్దున్నే పిలకాయలందర్ని లేపి, చేతుల్లో కక్కర కొడవలి పెట్టి మంగళగుట్టకి పిలుచుకోనిపొయినాడు సుబ్బారెడ్డి అయివోరు.

బోదగడ్డికోసి మోపులు కట్టి ఎత్తుకోని వచ్చినారు.

ఇళ్ళు కప్పే కొండప్పన్నని పిలిచి, చెదులు తినేసిన కప్పుని దిగతోసేసి బోదగడ్డితో కప్పించినాడు.

గాలివీచినప్పుడు బోదగడ్డి గమగమా పలవరిస్తా వున్నింది.

బడిముందు మగ పిలకాయలచేత పాదులు తవ్వించి, ఆడ పిలకాయలచేత పూలమొక్కలు నాటించినాడు. కొన్నాళ్ళకి సరసరా పెరిగిపొయిన పూలతోట రకరకాల పూలతో పలవరిస్తా వున్నింది.

పూలమింద సీతాకోక చిలుకలు ఎగరతా వాలతా వుండేవి.

చింతచెట్ల కింద రెండు అంకణాల బోదకొట్టాం బొమ్మరిల్లు మాదిరి వుండేది. ద్వారానికి రెండువైపులా వుండే కిటికీల మింద గువ్వలొచ్చి వాలి కిచకిచా అరస్తా పలకరించేవి.

బడి వెనక చెట్లు కొట్టించి చదును చేయించినాడు. ఆ జాగాలో మాపటేల బడి వొదిలినప్పుడు ఆటలు ఆడుకునే వాళ్ళు.

చింతచెట్ల కింద కుర్చోని పిలకాయలు పాఠాలు వల్లిస్తా వుంటే కోకిలలు కూస్తున్నట్టుండేది.

బాపనోళ్ళు వేదాలు వల్లిస్తున్నట్టుండేది.

ఆ బడిలో మాతమ్మ అని ఒగ పిల్ల వున్నింది. గుడ్డలు మాసిపొయ్యి మురికిగొబ్బు కొడతా వుండేది. ముక్కులోనుంచి మీగడ కారినట్టు చీమిడి కారతా వున్నింది. వొళ్ళంతా తీట. పొట్టులేసి నెత్తురు కారేట్టు గీరుకుంటా వున్నింది. వొళ్ళంతా పొలుసు కంపు కొట్టేది.

''మేఁయ్ మాతమ్మ.. నువ్వు రేపట్నుంచి శుభ్రంగా స్నానంచేసి, ఉతికిన గుడ్డలు కట్టుకోని రావల్ల. సరేనా?'' అన్నేడు సుబ్బారెడ్డి అయివోరు.

ఆయమ్మి సరే అని తలవూపిందేగాని మరుసటిరోజు గూడా మురికిగొబ్బు కొడతానే వచ్చింది. బడికిపోనని ఏడిస్తే వాళ్ళమ్మ సంకనెత్తుకోని వచ్చింది.

సంకలోనుంచి దింపతా,

''వుతికిన గుడ్డలు కట్టుకోని రమ్మని చెప్పినారంట. మాకు అంత సగితి యాడిది సారు. పూట గడవడమే కష్టం. కూలి చేస్తేగాని కుండ గాలదు. మారుకట్టుకునే దానికి గుడ్డలు లేవు. అవిగూడా తిరిపెంగుడ్డలు.. కట్టుకుంటే ఉతికేదానికి వీలుగాదు. ఉతికితే కట్టుకునేదానికి వీలుగాదు'' అనింది.

''ఏంమ్మా.. రోజూ నీళ్ళు పోసేదానికి ఏమి? నీళ్ళు గూడా కరువా?'' అని అడిగినాడు సుబ్బారెడ్డి అయివోరు.

''ఆయమ్మిని ఈ పిల్లోల్లతోపాటు కుర్చనబెట్టి సదువు చెప్పకపోయినా పరవాలేదు. దూరంగా ఆ చింతచెట్టుకింద కుర్చోబెట్టి నాలుగు అచ్చిరం ముక్కలు నేర్పించండి సారు. మీకు పున్నెముంటుంది'' అని కండ్ల నీళ్లు పెట్టుకునింది.

ఆ మాటకి సుబ్బారెడ్డి అయివోరు భలే బాధపడిపొయినాడు.

సుబ్బారెడ్డి అయివోరు కండ్లముందు వున్నంతవరకు చేరదీసినట్టే చేరదీసి కనుమరుగవతానే కాకులు పొడిచినట్టు పొడిచి మాతమ్మని దూరంగా పెట్టేవాళ్ళు.

చాన్నాళ్లుగా గమనించినాడు సుబ్బారెడ్డి అయివోరు.

ఒగరోజు ఏం చేసినాడంటే?

''మీరు ఆయమ్మిని దూరంగా పెడతా వుండారు గదా! నేనిప్పుడు ఆయమ్మిని పూలచెట్టుగా మార్చేస్తాను. అప్పుడు మీరే ఆయమ్మి దెగ్గిరికి పరిగెత్తుకుంటా పోతారు'' అని చెప్పి గోరంట్ల బావిలోనుంచి రెండు కడవల నీళ్ళు తెప్పిచ్చి మాతమ్మ నెత్తిన కుమ్మరించినాడు.

మాతమ్మ ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయింది.

బెత్తం తీసుకోని వొళ్ళంతా దీడేసరికి పూలచెట్టుగా మారిపొయింది.

పిలకాయలైతే నోర్లు తెరిసి నిశ్చలకపొయినారు.

అద్భుతమైన సువాసన వచ్చింది. పలపలా పూలవాన కురిపించింది. పిలకాయలు ఒకర్ని ఒకరు తోసుకుంటా పూలు ఏరుకున్నేరు.

మల్లా రెండు కడవల నీళ్ళు పూలచెట్టు నెత్తిన కుమ్మరించి, బెత్తంతో దీడేసరికి పూలచెట్టు మాతమ్మగా మారిపొయింది.

ఆపొద్దుట్నుంచి పొలుసు వాసనతో కాకుండా పూలవాసనతో పలవరిస్తా వున్నింది మాతమ్మ.

* * *

సుబ్బారెడ్డి అయివోరికి సేద్దిమంటే భలే ఇష్టం. కనమోరిపేటలో కాపురం వుండేవాడు. బొగ్గులు తినే కరణం మడిని, చేనుని గుత్తకి తీసుకున్నేడు.

చదువు చెప్పడంతోపాటు పిల్లలచేత సేద్దిం

గూడా చేయించేవాడు. వడ్లు, చెనిక్కాయలు అమ్మేసి వచ్చిన డబ్బుతో పిలకాయలకి కొత్తగుడ్డలు కొనిచ్చేవాడు. పలకలు, పుస్తకాలు తీసిచ్చేవాడు. మిగిలిన డబ్బుని వాళ్ళ పేరుమీద పోస్టాఫీసులో పొదుపు చేసేవాడు.

తొలేటి వానలు పడినాయి.

శని, ఆదివారాల్లో మగపిలకాయలు మడకలు కట్టి దుక్కిలు దున్నినారు. ఆడపిలకాయలు కట్టే కంపా ఏరేసినారు.

మల్లా మలేటి వానలు పడినాయి.

మగపిలకాయలు గెడ్డలు తోలినారు. ఆడపిలకాయలు సాలల్లో చెనిగింజలు పూడ్చిపెట్టినారు.

బుగ్గన వక్కాకు పెట్టుకున్నెట్టు భూమి బుడిపెలేసింది. పగుళ్ళుదీసి మొలకలొచ్చినాయి. ఆకులేసి చెనిగి చెట్లు పసుపుపచ్చని పూలు పూసినాయి.

కనవోరి బావికింద మగపిలకాయలు మడకలు కట్టి మడిని చేడేసినారు.

ఆడపిలకాయలు వొట్టికాలులోతు బురదలో దిగి,

''రామచిలకల దండొచ్చి రాగిచెట్టుమింద వాలింది. రామన్నరామ!''

రాగిచెట్టు చిలకల్ని పూసింది. కిలకిలా నవ్వింది, రామన్న రామ!'' అని కోకిలలు కూసినట్టు పాటలు పాడతా నాట్లు వేసినారు.

వరిమడి గంటుకట్టుకోని సరసరా కర్రలేసింది. ఆడదాని మాదిరి పొట్టకొచ్చింది. చూస్తాచూస్తా వుండగానే పొట్టపగిలి పాలకంకులు తలలు బయటికి పెట్టి గాలికి తలలూపతా వున్నేయి.

ఆ వరికంకుల మింద గువ్వలొచ్చి వాలి ఊయలూగినాయి.

చెనిగిచెట్లు తవ్వకానికి వచ్చినాయి.

ఒగ ఆదివారం పూట పిలకాయలు తొలికిలు చేతపట్టి చెనిగిచెట్లల్లో గెడ్డి తవ్వతా వున్నేరు. వాళ్ళల్లో బుజ్జిరెడ్డి అనేసి ఓ పిలగాడు వున్నేడు.

వాడు తిండికి తిమ్మరాజు. పనికి దొంగరాజు.

ఉచ్చకని కొంచేపు, దొడ్డికని కొంచేపు, నీళ్ళు తాగేదానికని కొంచేపు అని టకరా చేసేసి చెనిగి చెట్లు తవ్వకుండా ఎగనూకతా వున్నేడు.

పిలకాయలందరు వంచిన తల ఎత్తకుండా తొలికిలు ఆడిస్తా చెనిగి చెట్లల్లో గడ్డి తవ్వతా వుంటే, వీడు చెనిగిపూలమింద వాలతా ఎగరతా వుండే తూనికట్టెలతో ఆడుకుంటా వున్నేడు.

పెదబ్బ తొవ్వతా తొవ్వతా వుంటే తొలికికట్టె ఇరిగిపొయింది. సుబ్బారెడ్డి అయివోరి దెగ్గిరికొచ్చి ఇరిగిపాయిన తొలికికట్టెని చూపించినాడు.

''నీకు ఇంగొక తొలికి కట్టె ఇస్తానుండు'' అని చెప్పి తూనికట్టెలతో ఆడుకుంటా వుండే బుజ్జిరెడ్డిని పిలిచినాడు.

వాడొచ్చి చేతులు కట్టుకోని నిలబడినాడు.

వాడి నెత్తిన రెండు కడవల నీళ్ళు కుమ్మరించి, బెత్తంతో వొళ్ళంతా దీడేసరికి బుజ్జిరెడ్డి తొలికట్టెగా మారిపొయినాడు.

ఆ తొలికికట్టెని పెదబ్బ చేతికిచ్చినాడు.

ఆవిధంగా పాపం బుజ్జిరెడ్డి తొలికికట్టెగా మారి పొయ్యి పొద్దుగూకేంత వరకు చెనిగిచెట్లల్లో గెడ్డి తవ్వతానే వున్నేడు. ఉచ్చకనీ, దొడ్డికనీ పనిచెయ్యకుండా ఎగనూకేదానికి వీలులేకుండాపొయింది.

మాపటేల మల్లా తొలికికట్టెమింద రెండు కడవల నీళ్ళు కుమ్మరించి, బెత్తంతో దీడేసరికి తొలికి కట్టె బుజ్జిరెడ్డిగా మారిపొయింది.

ఒగరోజు ఏమైందంటే? బుజ్జిరెడ్డి వాళ్ళ కాడెద్దుల్లో ఒగ ఎద్దు సచ్చిపొయింది. మడక కడదామంటే ఎద్దులేదు. అందరూ వానలు పడతానే గబగబా దుక్కిలు దున్నుకుంటా వుండారు.

'నేను వెనకపడిపోతినే' అని భలే చింతగా వున్నింది బుజ్జిరెడ్డి వాళ్ళనాయనకి.

అది గమనించినాడు సుబ్బారెడ్డి అయివోరు.

''ఏంబా రెడ్డి? ఏం దిగులుగా వుండావే?'' అని అడిగినాడు సుబ్బారెడ్డి అయివోరు.

''అందరూ దుక్కిలు దున్నుకుంటా వుండారు సార్. జత ఏద్దామంటే ఎద్దు లేదు'' అన్నేడు బుజ్జిరెడ్డి వాళ్ళ నాయన.

''నీ కొడుకు వుండాడుగదా! బుజానికి కాడిమానెత్తి మడక కట్టు. వొళ్ళు వొంగుతుంది'' అన్నేడు సుబ్బారెడ్డి అయివోరు.

''వాడితో నాకు పెద్ద దిగులు సార్. రైతు పుట్టక పుట్టినాడే కాని వొట్టివోగు పుట్టక పుట్టినాడు. పనికి వొంగడు'' అన్నేడు.

''నేనొక పనిచెప్తాను. చేస్తావా?'' అన్నేడు సుబ్బారెడ్డి అయివోరు.

''చెప్పండి సార్. వాడు బాగుపడితే సాలు'' అన్నేడు బుజ్జిరెడ్డి వాళ్ళ నాయన.

''వాడి నెత్తిన రెండు కడవల నీళ్ళు పొయ్యి. ఈ బెత్తంతో వొళ్ళంతా దీడు. వాడు ఎద్దుగా మారిపోతాడు. మడక కట్టి దుక్కి దున్ను. మాపటేల మల్లా రెండు కడవలు నీళ్ళు నెత్తిన కుమ్మరించి, బెత్తంతో ఎద్దువొళ్ళంతాదీడు. నీ కొడుకుగా మారిపోతాడు'' అని చెప్పి బెత్తం ఇచ్చినాడు సుబ్బారెడ్డి అయివోరు.

''నా కడుపులో పాలుపోసినారు సార్'' అని చెప్పి బెత్తం తీసుకోని పొయ్యి కొడుకుని ఎద్దుని చేసి మడక కట్టి దుక్కిలు దున్నినాడు.

పాపం బుజ్జిరెడ్డి ఆవిధంగా కష్టంచేసేదానికి అలవాటుపడినాడు.

* * *

అప్పుడు ఐదో తరగతి చదవతా వున్నేడు పెదబ్బ. ఆరు నెలల పరీక్షలకి ముందు వారం రోజులు బడికి రాకుండా ఎగనూకేసినాడు.

బడికి పోవడమంటే చేతులకి బేడీలు వేసి జైలుకి పట్టకపొయినట్టుండేది పెదబ్బకి.

నోట్సు రాయనందుకు బడికి పోకుండా మంగళగుట్టలో ఏనుగు గుండ్ల దగ్గర దాక్కుంటే పెదబ్బకి సుబ్రమన్నెస్వామి కనిపించాడు. చక్కెర పొంగలి వండుకోని తిన్నేరు అని నెమలి దేవుడు కతలో చెప్పుకున్నాం గదా! సాకులో సాకుగా అప్పుడు వారం రోజులు బడికి పోకుండా ఎగనూ



## అంతా నటన కాదు!

హీరోలతో నటించేటపుడు వారిపై ఆకర్షణ కలగొచ్చు. సెక్సువల్ ఇంట్రెస్ట్ పెరగొచ్చు. అయితే ఇది అందరి విషయంలో కాకపోయినా ఎవరో ఒకరి విషయంలో తప్పకుండా జరుగుతుంది. ఇది నిజంకాదు, హీరోలతో మేం చేసేదంతా నటనే అని ఎవరన్నా చెబితే అది నిజంకాదు అబద్ధం. మానవ సహజమైన విషయాలు కొన్ని వుంటాయి. వాటికి ఎవరూ అతీతులు కాదు. ప్రేమ లేకుండా కూడా కొన్నిసార్లు సెక్స్ వుంటుంది. ఇది మాట్లాడ్డానికి చాలా ధైర్యం కావాలి. ఇంతకూ ఈ ధైర్యశాలి ఎవరో అర్థమైందిగా, ఇంకెవరు మనీషా!



## కెనడా గొడవ

ఈమధ్య 'దస్' అనే సినిమా షూటింగ్ కెనడాలో జరిగినప్పుడు అక్కడి పేపర్లు సంజయ్ దత్‌ను టెర్రరిస్ట్‌గా చిత్రిస్తూ కథనాలు రాశాయి. దాంతో సంజయ్‌దత్‌కి కోపమొచ్చి ఇంకెప్పుడూ కెనడాకి షూటింగ్‌కి రానని తేల్చి చెప్పాడు. ఆయన మిత్రుడు సునీల్‌షెట్టి కూడా ఇదే మాటపై నిలబడి ఇకపై తను కూడా కెనడా మొహం చూడనని శపథం చేశాడు. అంతేకాకుండా కెనడాలో ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటుచేసి సదరు పేపర్లు సంజయ్‌కి క్షమాపణలు చెప్పకపోతే కోర్టుకు వెళతామని హెచ్చరించారు. అయితే ఇప్పటివరకూ ఆ పత్రికలు ఉలకలేదు, పలకలేదు. రామాయణంలో పిడకల వేటలా ఈ గొడవొచ్చి షూటింగ్ ఆగిపోయిందని నిర్మాత మాత్రం లబోదిబోమంటున్నాడు.

కేసినాడు.

తరవాత ఏమైందంటే?

సుబ్బారెడ్డి అయివోరు నోట్సు సంగతి మరిచిపాయింటాడులే! అని కుశాలంగా బళ్ళోకి అడుగు పెట్టాడు పెదబ్బ. సుబ్బారెడ్డి అయివోరు వస్తానే పెదబ్బనే లేపినాడు.

పైకి లేసి చేతులు కట్టుకోని నిలబడినాడు పెదబ్బ.

''ఏంబా దొరవారు? ఎక్కడికి పాయినారు ఇన్నిరోజులు?'' అని అడిగినాడు.

''జొరం సార్'' అన్నేడు పెదబ్బ.

''జొరమా? అయ్యయ్యో! మీ నాయన మొన్న సంతలో కనిపించినాడు. ఆ విషయం చెప్పనేలేదే నాకు'' అన్నేడు.

''సార్... పెదబ్బకి మంగళగుట్టలో నెమలి దేవుడు కనిపించినాడంట సార్. ఇద్దో నెమలీక గూడా ఇచ్చినాడు'' అని మద్దిలో దూరి పెదబ్బ పుస్తకంలోని నెమలీకని తీసి చూపించినాడు కుమ్మరోళ్ళ సూరిగాడు.

''రేయ్... నువ్వు ఇట్లారా?'' అని పిలిచినాడు సుబ్బారెడ్డి అయివోరు.

పాపం సూరిగాడొచ్చి అమాయకంగా సుబ్బారెడ్డి అయివోరి ముందు చేతులు కట్టుకోని నిలబడినాడు.

''నెమలిదేవుడు కనిపించినాడని కతలు చెప్పినాడా మీకు? ఏం దొరవారు? కతలు చెప్పడం ఎప్పుడు నేర్చుకున్నారు?'' అని అడిగినాడు పెదబ్బని.

''కతలు కాదు సార్. నిజంగానే కనిపించినాడు సార్. చచ్చిపాయిన రాగిచెట్టుని పాణంపోసి మల్లా బతికించినాడు. చక్కెర పొంగలి వండుకోని తిన్నేము. తుపాకి తీసుకోని ఆకాశాన్ని తూట్లు తూట్లుగా కాల్చేస్తే, మంచు ముత్యాలతో నెత్తుటి గాయాలని కడిగి ఆకాశాన్ని శుభ్రంచేసినాము'' అని గుక్కతిప్పుకోకుండా చెప్పినాడు పెదబ్బ.

''నోట్సు రాసుకోనిరారా అంటే వారం రోజులు బడి ఎగనూకేసి ఇప్పుడు కాకమ్మ కతలు చెప్తావా?'' అని బెత్తం తీసుకోని నాలుగు పీకులు పీకినాడు పెదబ్బని.

కాళ్ళు కట్టేసి, దూలానికి తలకిందులుగా ఏలాడదీసి, తలకింద నాగదారి కంప పేర్చి పెదబ్బని కోదండమేసినాడు సుబ్బారెడ్డి అయివోరు.

పెదబ్బ లబలబా నోరు కొట్టుకున్నేడు.

''వీడ్ని చూసి బుద్ధి తెచ్చుకోండి. ఎవడన్నా బడి ఎగనూకినాడంటే వీడిగతే పడుతుంది మీకు. ఎల్లుండి నుంచి ఆరునెలల పరీక్షలు. కోడి కూస్తానే లేసి పుస్తకం చేతపట్టాలి. పొద్దున్నే ఇంటింటికీ వచ్చి విచారిస్తాను'' అని బెత్తం చూపించినాడు సుబ్బారెడ్డి అయివోరు.

పొద్దున్నే కోడి కూస్తానే లేసి కిరసనాయిలు బుడ్డీ ఎలతర్లో పుస్తకాలు చేతపట్టి, పెద్దగా గొంతెత్తి సదవతా వుండారు.

మంచులో తడస్తా,

చేతిలో బెత్తం పట్టుకోని ఇంట్లోకి తలపెట్టి తొంగిచూస్తా వీధివీధి తిరగతా వుండాడు సుబ్బారెడ్డి అయివోరు.

తిరగతా తిరగతా పెదబ్బ వాళ్ళింటి ముందుకొచ్చి నిలబడినాడు. లోపల బుడ్డీ వెలుగుతోంది. గొంతు వినిపించడం లేదు.

ఇంట్లోకి తలపెట్టి తొంగి చూసినాడు. పెదబ్బ దీపం ముందు చక్కాలు ముక్కాలు వేసుకుని కుర్చున్నాడు. వొళ్ళో పుస్తకం పెట్టుకోని, వెచ్చగా దుప్పటి కప్పుకోని కుర్చోనే తూగతా వుండాడు.

దగ్గరికి పాయినాడు సుబ్బారెడ్డి అయివోరు. మోకాళ్ళమింద కుర్చున్నాడు.

పెదబ్బకి మెలుకువ వచ్చింది. ఎదురుగా సుబ్బారెడ్డి అయివోరు. ఉలిక్కిపడి వెనక్కి జరిగినాడు. తాడుతో కట్టినచోట వట్టికాళ్ళు ఎర్రగా కమిలిపొయ్యి పొక్కు కట్టినాయి. వొంటిమింద దెబ్బలు వాతలు తేలినాయి.

కమిలిన కాళ్ళని చేత్తో తడిమినాడు సుబ్బారెడ్డి అయివోరు. కండ్లల్లో నీళ్లు తిరిగినాయి.

చానారోజులుగా గమనిస్తా వుండాడు. పెదబ్బకి చదువంటే పాణంమిందికి వచ్చేది. నెత్తికి గుండెత్తుకున్నెట్టుండేది. పుస్తకం పట్టుకుంటే మత్తు మందు మింగినట్టు నిద్దరొచ్చేది.

సుబ్బారెడ్డి అయివోరు పెదబ్బని కొట్టలేదు. తిట్టలేదు.

రెండు కడవల నీళ్ళు నెత్తిన కుమ్మరించినాడు. బెత్తం తీసుకోని వొళ్ళంతా తడిమేసరికి పెదబ్బ మట్టి ప్రమిదగా మారిపొయినాడు. ఆ ప్రమిదలో నూనె పోసి, వత్తివేసి వెలిగించినాడు.

గాలికి రెపరెపలాడింది దీపం. ఆరిపోకుండా చేతులు అడ్డంపెట్టినాడు సుబ్బారెడ్డి అయివోరు.

అని కత చెప్పింది పెద్దింటి దీపం.

★

*దీపం పెట్టిన సుబ్బారెడ్డి అయివోరి చేతులకీ,*
*పులికంటి కృష్ణారెడ్డి గారి చేతులకీ,*
*వంశీగారి చేతులకీ ఎంతో ఇష్టంగా...*